హదీసు 12 الحديث

ప్రయోజకరమైన వాటిలో
# నిమగ్నం కావాలి

عَنْ أَبِي هُرَيْرَةَ (رَضِيَ اللهُ عَنْهُ) قَالَ: قَالَ رَسُولُ اللَّهِ (صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ) "مِنْ حُسْنِ إِسْلَامِ الْمَرْءِ تَرْكُهُ مَا لَا يَعْنِيهِ".

حَدِيثٌ حَسَنٌ، رَوَاهُ التِّرْمِذِيُّ [رقم: ٢٣١٧] ، وغيره.

## పదాల విశ్లేషణ

مِنْ 'మిన్':
అనే పదం : కొన్నింటిని విడదీయటానికి, లేదా కొన్నింటిని వివరించటానికి.

اَلْحُسْنُ 'అల్ హుస్ను' :
(నా) (ఏక) :(బహు) 'అల్ మహాసినున్' اَلْمَحَاسِنُ స్వరూపం, అందం, ఆకర్షణీయం.

حُسْنُ 'హుస్ను' :
చెండాలమునకు విరుద్ధము, ఇక్కడ ఉద్దేశం ఆకర్షణియం.

عَنَى 'అన' :
(క్రియ) 'యఅని' : ఉద్దేశిస్తున్నాడు, తలంపుతో వున్నాడు, నెపంతో వున్నాడు. అవసరమైన.

## అనువాదం

హజ్రత్ అబూ హురైరా (رضي الله عنه) కథనం: దైవ ప్రవక్త (ﷺ) ఇలా ప్రబోధించారు: "మనిషి యొక్క ఇస్లాం విశిష్టత ఏమిటంటే అతను నిష్ప్రయోజనకరమైన విషయాలను విడిచి పెట్టడం".

(అంటే అతను మంచి ముస్లిం అనడానికి నిర్వచణం)

---

పుస్తక సూచనలు

తిర్మిజి (హసన్) - 2317 .
తెలుగు రియాజుస్సాలిహీన్ 1- పేజి 129, హ67.

## హదీసు ప్రయోజనాలు

1. మనిషి అనవసరపు విషయాలను విడిచిపెట్టాలి. దాని ద్వారా తన ధర్మమునకు భద్రత, మరియు తన సమయానికి రక్షణ వుంటుంది.

2. ప్రవక్త (ﷺ) ఈ హదీసులో భయభీతిని సమీకరించివేశారు.

3. మనిషి తన ధార్మిక మరియు ప్రాపంచిక జీవితానికి సంబంధించిన అవసరమైన విషయాల్లో మాత్రమే నిమగన్నమై ఉండాలి.

4. ముస్లిం యొక్క లక్షణం ఏమిటంటే ఉత్తమమైన విషయాల్లో నిమగ్నమై వుంటాడు. హీనమైన విషయాలకు దూరంగా ఉంటాడు.

5. అనవసరపు విషయాలను విడనాడినట్టైతే తన మనసుకు నెమ్మది, శాంతి, మరియు సమయానికి రక్షణ, ఇంకా మానానికి భద్రత వుంటుంది.

6. ఇస్లాం మంచితనం ఏమిటంటే అనవసరపు మాటల నుండి నోటిని కొపాడుకోవడం. ఈ మాటకు ఆధారం: **'మనిషి యొక్క ఇస్లాం విశిష్టత ఏమిటంటే అనవసరమైన విషయాలను వదిలి తక్కువగా మాట్లాడటం.'**

7. 'కాఫిర్' (అవిశ్వాసి) ఇస్లాం స్వీకరించినప్పుడు అతని ఇస్లాం ఉత్తమం కాజాలదు. ఎప్పటి వరకు అంటే అతను ఇస్లాంకి పూర్వం చేస్తూవున్న పాపాకార్యాల నుండి దూరమైనంత వరకూ. ఈ వాఖ్యముకై ప్రవక్త (ﷺ) ఉపదేశం: 'ఎవరైనా ఇస్లాంలో మంచిగా వుంటే అతను **'జాహిలియ్యత్'** (అజ్ఞాతకాలం) లో చేసిన కార్యాల పట్ల ప్రశ్నించబడదు. మరి ఎవరైతే ఇస్లాంలో చెడుగా మెలుగుతాడో అతని యొక్క ఆది మరియు ఆఖరి (ఇస్లాంకు పూర్వం మరియు ఇస్లాం తరువాత చేస్తున్న చెడు కార్యాల) గురించి ప్రశ్నించబడుతుంది.

8. ఇస్లాం సమస్త మంచి గుణాలతో కూడియున్నది. మరియు ఇస్లాం యొక్క గుణాలు రెండు వాక్యాల్లో జతచేయబడ్డాయి. **'నిస్సందేహంగా అల్లాహ్ ఆదేశిస్తున్నాడు న్యాయము మరియు ఉపకారము పట్ల.'**(16 సూ: ఆ 90).

9. 'ఈమాన్' పెరుగుతూ తరుగుతూ వుంటుంది.

10. మంచి నుండి చెడును వేరుచేయాలి.